RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం 09అక్టోబర్ 2024

Digital Edition

## హర్యానా ఫలితాలపై స్పందించిన హరీష్ రావు, కేటీఆర్



మన సాక్షి గొంతుక డెస్క్ హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్రావు పేర్కొన్నారు.హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని హరీశ్రావు తెలిపారు.ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీశ్రావు డిమాండ్ చేశారు. కశ్మీర్లో బీజేపీని విశ్వసించలేదు.. హర్యానాలో కాంగ్రెసు విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్రావు పేర్కొన్నారు.హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్యారెంటీల పేరుతో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఆ విషయాన్ని హర్యానా ప్రజలు గ్రహించారు అని కేటీఆర్ తెలిపారు.ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయి. 2029లో బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్కు దూరంగా ఉంటాయి. తదుపరి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం. దశాబ్దం అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు. గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక( 5 గ్యారెంటీలు), హిమాచల్ ప్రదేశ్ ( 10 గ్యారెంటీలు), తెలంగాణ( 6 గ్యారెంటీలు) ప్రజలను గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధమని హర్యానా ప్రజలు గ్రహించారని కేటీఆర్ తన ట్వీట్లో పేర్కొన్నారు.

## రెజ్లర్ వినేష్ ఫోగట్ ఘనవిజయం





మన సాక్షి గొంతుక డెస్క్ హర్యానా రాష్ట్రం నుండి జులాన అసెంబ్లీ నుండి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం సాధించారు. వినేష్ ఫోగట్ తన సమీప ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపొందారు. వినేశ్కు మొత్తం 65,080 ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి యోగేశ్ కుమార్కు 59,065 ఓట్లు వచ్చాయి.గెలుపు అనంతరం తన విజయంపై వినేశ్ ఫోగట్ మొదటిసారి స్పందించారు. 'ఇది ఎల్లప్పుడూ దేశంలో పోరాట మార్గాన్ని ఎంచుకునే ప్రతి అమ్మాయి గెలుపు. మహిళల పోరాటం వృథా కాదు. సత్యమే గెలిచింది. ఈ దేశం నాకిచ్చిన ప్రేమను నేను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను' అని అన్నారు. ఫలితాలపై ఇంకా క్లారిటీ రాలేదని, హర్యానాలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.వినేశ్ ఫోగట్ విజయంపై మాజీ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కూడా మాట్లాడారు. 'ఆమె మన పేరును ఉపయోగించుకొని గెలిస్తే, దాని అర్థం మనం గొప్ప వ్యక్తులం. నా పేరుకు అంత శక్తి ఉంది. నా పేరుతో గెలవడం ద్వారా ఆమె పడవ దాటింది. కానీ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయింది' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు బజరంగ్ పునియా మాట్లాడుతూ.. భారతదేశ బిడ్డ వినేశ్ ఫోగట్కు అభినందనలు. ఈ పోరు కేవలం ఒక్క జులనా సీటు కోసమే కాదు.. పార్టీల మధ్య కాదు. ఈ పోరాటం దేశంలోని బలమైన అణచివేత శక్తులకు వ్యతిరేకంగా జరిగింది. ఇందులో వినేశ్ విజేతగా నిలిచింది' అన్నారు.

## కుల వృత్తిదారులను ప్రోత్సహిస్తాం




మన సాక్షి గొంతుక డెస్క్ తుపాను, వర్షాలు, వరదల వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచి పాలేరు జలాశయంలో చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని, అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇది పేదల ప్రభుత్వామని, పేదోడి కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.వరదల వల్ల పేదలు ఇళ్లు కోల్పోయారని, అలాంటి బాధితులకు ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకార తాను అందుబాటులో ఉంటానని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తిదారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తున్నామని పొంగులేటి అన్నారు. ప్రజలు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చారో అదే విశ్వాసంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురామ్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ సాయి, ఐటీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు పాల్గొన్నారు.

## జమ్ముకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా..



మన సాక్షి గొంతుక డెస్క్ ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్కు కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే విషయాన్ని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా ప్రకటించారు.జమ్ముకశ్మీర్కు కాబోయే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లానే అని ఫరూఖ్ అన్నారు. ప్రజలు గొప్ప తీర్పును వెలువరించారని ఆయన కొనియాడారు. కాగా, ఫరూఖ్ అబ్దుల్లా కుమారుడైన ఒమర్ అబ్దుల్లా ఇదివరకు కూడా జమ్ముకశ్మీర్ సీఎంగా పనిచేశారు. ఇండియా కూటమి అధికారాన్ని చేపట్టబోతున్న నేపథ్యంలో అబ్దుల్లా నివాసం వద్ద సంబరాలు చేసుకుంటున్నారు.

## రైతులకి సోలార్ సిస్టం



మన సాక్షి గొంతుక డెస్క్ ఒక్క నిమిషం కూడా పవర్ పోకుండా చూస్తున్నామని, రైతులకి సోలార్ సిస్టం కూడా అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో కరెంట్ పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యుత్ సిబ్బంది అధికారుల పాత్ర చాలా ప్రాధాన్యత వుంటుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వ్యవసాయ పంపు సెట్ల ను నెలరోజుల్లోనే ఇస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సిబ్బంది అధికారులు పొలం బాట పట్టాలని, ఇక్కడ విద్యుత్ సమస్య రాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.వరదల ప్రభావితం అయిన ఖమ్మంలో విద్యుత్ సమస్య లేకుండా చేసిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కార్మికులకు భట్టి విక్రమార్క అభినందనలు చెప్పారు. ఖమ్మం కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మంగళవారం డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో ఒకరిద్దరి వల్ల చెడ్డ పేరు వస్తుందని.. ప్రజలు ఫోన్ చేసినప్పుడు విద్యుత్ అధికారులు స్పందించాలని వారిని ఆదేశించారు. శాఖ పరమైన సమస్య ఉంటే పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయనా అన్నారు. 2029-30 నాటికి 20 వేల మెగావాట్ల విడి ఉత్పత్తికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. 1912 అనే ట్రోల్ ఫీ నెంబర్ కు కాల్ చేస్తే విద్యుత్ సమస్యను తీర్చే విధంగా సిస్టం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.గ్రీన్ ఎనర్జీ పవర్ ని ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుందని ఆయన వివరించారు. కొత్తగా లైన్స్, పోల్స్ వేయడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవర్ డ్రిప్ కాకుండా ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని అన్నారు. రైతులకు పంటలతో పాటు పవర్ తో కూడా ఆదాయం వచ్చే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. గ్రామాల్లోని ఇండ్లపై కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. మధిర నియోజకవర్గంలోని సిరిపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా పూర్తి స్థాయి సోలార్ పవర్ ను ఏర్పాటు చేశామన్నారు భట్టి.

సబ్ స్టేషన్స్, ట్రాన్స్ఫర్మర్లు నెలలో కేటాయిస్తామని గుడ్ న్యూస్ చెప్పారు. విద్యుత్ శాఖలో పదేళ్ల నుంచి రాని పదోన్నతులు కల్పించాము. సిబ్బందికి పని భారం తగ్గించడానికి ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేస్తామన్నారు. . ఆదిలాబాద్ నుంచి మొదలు ఖమ్మం సీతమ్మ సాగర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు విద్యుత్ అవసరమని చెప్పారు. విద్యుత్ శాఖ లో పని చేసే వారి పిల్లల కోసం విద్యకు సంబంధించిన ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజల: దసరా శుభాకాంక్షలు చెప్పారు.


## మా కుటుంబం మానసిక క్షోభకు గురైంది"



మన సాక్షి గొంతుక డెస్క్ సీని జంట అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్య లను అక్కినేని నాగార్జున తీవ్రంగా ఖండించారు. సినీ ఇండస్ట్రీ మొత్తం మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. చివరకు కొండా సురేఖ వ్యాఖ్యలపై కోర్టును ఆశ్రయించారు నాగార్జున. క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు నాంపల్లి కోర్టులో పిటిషన్ విచారణ జరిగింది. ప్రొసిజర్ ప్రకారం పిటిషనర్ వాంగ్మూలాన్ని న్యాయస్థానం రికార్డు చేసింది. నాగార్జున స్టేట్మెంట్ తర్వాత సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. కోర్టుకు నాగార్జునతో పాటు భార్య అమల, కుమారుడు నాగ చైతన్య, సుప్రియ, అట్ల వెంకటేశ్వర్లు, సుశాంత్ తల్లి, నాగార్జున సోదరి నాగసుశీల హాజరయ్యారు.సినిమా రంగం ద్వారా మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా మా కుటుంబం పట్ల ఆధారాభిమానాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. సినిమా రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మా కుమారుడు విడాకులకు మాజీ మంత్రి కేటీఆర్ కారణం అని మంత్రి అసభ్యంగా మాట్లాడారు. అలా మాట్లాడం వల్ల మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటలు అన్ని అసత్య ఆరోపణలు. రాజకీయ దురుద్దేశంతో మంత్రి ఇలాంటి వాఖ్యలు చేశారు. ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్న తన కుటుంబం తీవ్ర మనో వేదనకు గురైంది. మంత్రి మాట్లాడిన మాటలు అన్ని టెలివిజన్ ఛానెల్స్లో ప్రసారం చేశాయి. అన్ని పేపర్స్ ప్రచురితం చేశాయి. దీని వల్ల మా కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. దేశ వ్యాప్తంగా మా కుటుంబంపై తీవ్ర ప్రభావం పడింది. ఇలా మంత్రి చేసిన వ్యాఖ్యల వల్ల మా కుటుంబానికి నష్టం జరిగింది. మా కుటుంబం మానసిక క్షోభకు గురైంది" అంటూ కోర్టుకు నాగార్జున స్టేట్మెంట్ ఇచ్చారు.

పట్టణంలోని 27 వార్డులోని శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ హోల్లో భాగంగా మంగళవారం అమ్మవారు "మహా చండీ దేవి" అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.దేవాలయ పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త,ఇఓ చిన్నం వంశీకృష్ణ,ఓరిగంటి శ్రీనివాస్,శ్రీరామ్ రెడ్డి,గట్టు దామోదర్,ఆరుట్ల శోభ అనంతరెడ్డి,మార్గం రవి,ఓరుగంటి ఆంజనేయులు,లగిశెట్టి వీరలింగం తదిరులు పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:**



# కలెక్టరేట్ లో

# బతుకమ్మ సంబురాలు



**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 9 న సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని,వివిధ శాఖల వారీగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

## పీఆర్టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా

# బోడ నరేందర్ యాదవ్

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



అక్టోబర్ 7,8 న హైదరాబాద్ లో జరిగిన పీఆర్టియుటిఎస్ రాష్ట్ర కౌన్సిల్ 35 వ సమావేశంలో జరిగిన ఎన్నికలలో జనగామ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల సిద్దెంకి స్కూల్ అసిస్టెంట్(తెలుగు)గా పని చేస్తున్న బోడ నరేందర్ పీఆర్టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఎన్నికైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పీఆర్టియు జనగామ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లా రెడ్డి,జనగామ మండల పీఆర్టియు అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి యం.డి. జలీల్ కు కృతజ్ఞతలు తెలియ చేస్తూ పీఆర్టియు సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి,విద్యార్థుల విద్యాభివృద్ధికి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనకున్న పరిధికి లోబడి,తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు.

## రైతులు వ్యవసాయ భూములు

# "కాపాడుకోవాల్సిన అవసరం ఉంది"




వరంగల్, అక్టోబర్ 08 (మన సాక్షి గొంతుక):కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ గాంధీభవన్లో రెండు రోజులపాటు జరుగుతున్న రైతుల జాతీయస్థాయి సమావేశాలకు హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అక్టోబర్ 7, 8 తేదీలలో దక్షిణ భారతదేశ 5రాష్ట్రాల నుండి బెంగళూరు లో ఎస్ కె ఎం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల యొక్క వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతూ.. దేశ రైతాంగాన్ని చైతన్యం చేయడానికి భారతదేశ దక్షిణాది రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాలలో జిల్లాలలో ఉన్న రైతు సంఘాలు గ్రామీణ స్థాయిలో రైతులు, దేశవ్యాప్తంగా సంఘటితంగా చేస్తూ.. వ్యవసాయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం రైతులకు ఉందని అన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలి. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని అదే విధంగా రైతులు సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తూ.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వీరికి వర్తింపచేసే విధంగా ఉండాలని, ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియ ఇస్తూ.. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయం నిర్వీర్యం చేయడానికి ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేస్తూ.. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా చూస్తుందని అన్నారు. పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నలకు పైన తెలిపిన అంశాలు అమలు చేయకపోవడం దీనికి నిదర్శనమని అన్నారు. రైతాంగం ఐక్యతగా ఉంటూ.. ఇట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా రైతాంగానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రాష్ట్ర రైతు సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:
గుర్రంపోడు మండలం లోని కొప్పోలు గ్రామంలో ఈరోజు ఆయిల్ పామ్ పంట రైతులకు లాభాల పంట అని ఈ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు.మంగళవారం గుర్రంపోడు మండలం కొప్పోలు రైతు వేదిక భవనంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయిల్ పామ్ పంట గురించి రైతులకు అవగాహన సదస్సులో ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి పలువురు అధికారులు మాట్లాడారు.హెచ్ ఆర్ ఎస్ కొండమల్లేపల్లి సీహెచ్ రాజా గౌడ్ మాట్లాడుతూ.. ఆయిల్ పాం సాగులో వచ్చే చీడపీడలు జాగ్రత్తల గురించి వివరించారు. ప్రస్తుతం ఉన్న రేటు టన్నుకు 17 వేల 43 రూపాయలు ఇది సాగు చేసే రైతులకు మంచి శుభవార్త అని వీవిఎస్ సాయిబాబా తెలిపారు.ఎరువుల యాజమాన్యం నేలలు నీటి లభ్యత తదితర అంశాలను రైతులకు వివరించారు.పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి యాదగిరి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయిల్ ఫామ్ 15 వేల ఎకరాల్లో సాగులో ఉందని త్వరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కూడా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి హెచ్ ఎస్ శ్రీనివాస్,అనుముల క్లస్టర్ ఉద్యాన అధికారి కే మురళి, మునుగోడు క్లస్టర్ అధికారి విద్యాసాగర్,మిర్యాలగూడ అధికారి షేక్ నసీమా,దేశి ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మయ్య, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం యాదగిరి,జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి,మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, గుర్రంపోడు మండల రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ అధికారి కట్టెబోయిన వెంకటేశ్వర్లు, మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు ఎవరినైనా ఉపయోగించుకొనగలడు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం



అక్టోబర్ 8 ఎవరైతే దేవుని కొరకు నిలబడి ఉండాలని కోరుకొందురో అటువంటి వారి కొరకు ఆయన పరిశుద్ధ గ్రంథములో ప్రేరేపించు మాటలను కురిపించెను. అప్పుడు ఆ మాటలను యిర్మీయా కొరకు కురిపించెను మరి ఈ రోజులలో మన అందరికీ ఆ మాటలు చెందును యిర్మీయా నేను బాలుడనే మాట్లాడుటకు నాకు శక్తి చాలదు అని కొంత వరకు అనాసక్తిని చూపెను, తరువాత అతను దేవుని మాటలతో ఎంతో ప్రోత్సహించబడటమే కాకుండా, ఒక దేవుని ప్రవక్తగా తన పని ముగించుటకు కావాల్సిన కృప కూడా ఇవ్వబడెను యిర్మీయా 1:6.9 లో భయపడవద్దు.నేను నీతో ఉన్నాను. ఈ మాటలు యిర్మీయాను పురికొల్పినవి నేను నీకు ఆజ్ఞాపించిన సంగతులన్నీ ప్రజలకు చెప్పవలెను. ఇది మాత్రమే చాలు ఈ మాటలతో ప్రభువైన దేవుడు యిర్మీయాను ముందుకు కొనసాగవలెను అని ప్రేరేపించెను. ఇటువంటప్పుడు మాత్రమే అనేక అడ్డంకులు వల్ల విశ్వాసమును కలిగి ఉన్నాము వారు చేయలేరు అనునది ఆలోచన యొక్క అడ్డగించు అడ్డంకిఇటువంటి వారి కొరకు మాత్రమే ఒక రోజు దేవుడు బిలాము యొక్క గాడిదను మాట్లాడునట్లు చేసెను దీని ద్వారా దేవుడు మనకు ఇచ్చు వర్తమానమేమనగా, గాడిదను కూడా మాట్లాడునట్లు చేయగల దేవుడు, ఆయన పని నిమిత్తం నిన్ను కూడా మాట్లాడునట్లు చేయగలడుఒకసారి ప్రభువైన యేసు యెరుషలేమునకు ప్రయాణమగుటకు సిద్ధపడి ఉండగా ఒక గాడిద ఆయనకు అవసరమై ఉన్నది. అవును, ఎవరినైనా తిట్టుటకు ఒరేయ్ గాడిద అనే పదమును మనము ఉపయోగించెదము. ఆ విధంగా అందరిచే ఒక బుద్ధిహీనుడుగా పిలువబడే వారిని కూడా దేవుడు ఉపయోగించుకొనగలడు.ఇప్పుడు, ఏ మాత్రం అలసిపోకుండా దేవుని వద్దకు రాగలవా నీవు ఉన్నపాటునే దేవుని వద్దకు రమ్ము,నీవు ఎవరివో ఆయనకు తెలుసు ఆయన నిన్ను మార్చగలడు మరియు ఆయన నీ గురించి నిర్ణయించినది, ఆయన తప్పక నీలో నెరవేర్చును మన అందరి జీవితాల పట్ల దేవుడు ఒక ఉద్దేశమును కలిగి ఉన్నాడని మీకు తెలుసా దీనియందు మీరు విశ్వాసం ఉంచండి. మీలో ఎవరైతే ఇటువంటి పోల్చలేని విశ్వాసము కలిగి ఉందురో, దేవునికి దగ్గరగా వచ్చి ఆయనను వెదకవలెను ( హెబ్రీ 11:6)లో దేవునినీ వెదుకువారికందరికీ ఫలము దయచేయును అని లేఖనములు వెల్లడి పరుచుచున్నవి. మన అందరిని ఈ ఆశీర్వాదముతో దేవుడు ఆశీర్వదించును గాకప్రార్థన మా పరలోకపు తండ్రీ ఎప్పుడైతే నీ పని కొరకు మేము పిలవబడినప్పుడు ఉన్నపాటునే నీ వద్దకు వచ్చునట్లు మరియు నీ పని నిమిత్తం మీ యందు విశ్వాసముంచునట్లు కావాల్సిన కృపను దయచేయండి. ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ ఆమెన్.

రచయిత జాక్ పూనెన్

## పండుగ దృష్ట్యా గొర్ల కాపరులు

# జాగ్రత్తగా ఉండాలి

**గొర్ల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



దసరా పండుగ దృష్ట్యా జనగామ జిల్లలో ఉన్న గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలని గొర్ల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ అన్నారు.గొర్ల కాపరులతో వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా గొర్ల దొంగలు ఎక్కువ అవుతారు,గొర్ల మందలపై దాడి చేసి గొర్లను ఎత్తుకొని వెళ్లే అవకాశాలు చాలా ఉంటాయి.ముఖ్యంగా వలస వచ్చిన గొర్ల కాపర్లు రాత్రిపూట,ఎప్పటికప్పుడు గొర్రెల మందను గమనిస్తూ ఉండాలి.రాత్రిపూట గొర్రెల దొడ్డి దగ్గరనే మనిషి కాపలాగా,ఉండి గొర్రెల మందలపై జరిగే దొంగల దాడిని ఎదిరించి నిలబడాలని సూచించారు.దసరా సందర్భంగా ఎవరు బెదిరించిన పండుగ పూట గొర్రెలను ఎవరికి ఇవ్వద్దు ఎవరైనా బెదిరిస్తే 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చి,ఫిర్యాదు చేయాలన్నారు.మహబూబ్ నగర్ లాంటి,ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన గొర్ల కాపర్ల సమస్యలు అడిగి తెలుసుకుని వారికి సలహాలు,సూచనలు తెలిపారు.కావునా గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం ఆంజనేయులు,ధన్వాడ సిద్ధులు,వెంకటపాలెం రాములు,బీరప్ప,అరకు మల్లప్ప, శివకోటి,రంగలపాలం మల్లేష్, పల్లగుంటి పెద్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ

# జిల్లా ఇంచార్జ్ గా కుర్ర గోపి యాదవ్ నియామకం

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా కుర్ర గోపి యాదవ్ నియమితులయ్యారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ నియామక ఉత్తర్వులను అందుకున్నారు.ఈ సందర్భంగా, గిద్దె రాజేష్ మాట్లాడుతూ, కుర్ర గోపి యాదవ్ చిన్న వయస్సులో వికలాంగుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, ఈ విధంగా ఆయన నల్గొండ జిల్లాలో ఇంచార్జ్ గా నియమితులవడం ఒక శుభపరిణామం అని పేర్కొన్నారు.అలాగే, ఆయన సేవలను రాష్ట్ర కమిటీ గుర్తించిందని, కుర్ర గోపి యాదవ్ వికలాంగుల హక్కుల పోరాటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా జరిగే నిరసన కార్యక్రమంలో కుర్ర గోపి యాదవ్ ముఖ్యపాత్ర పోషించే అవకాశం కల్పిస్తామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు త్వరలో ప్రకటించబడుతాయని, కనుగొనబడిన అవకాశాలను కుర్ర గోపి యాదవ్ సద్వినియోగం చేసుకోగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# షాదీ ముబారక్ మహెూత్సవంలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**



అక్టోబర్8 నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ పట్టణం.తూడి ఫంక్షన్ హాల్ నందిపాడు రోడ్డు నందునెల్లికల్ గ్రామ వాస్తవ్యులు.షేక్ సిరాజ్ కుమారుడు రంజాన్ వలి - సమీరా బేగం గార్ల షాది ముబారక్ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు నెల్లికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

# అన్న కు జన్మదిన శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున నియోజకవర్గం**



అక్టోబర్ 8 నాగార్జున సాగర్ నియోజకవర్గం యంగ్ డైనమిక్ లీడర్ పేదల పెన్నిధి, ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగా చూసుకునే నాయకుడు, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్న పుట్టినరోజు సందర్భంగా శాలువతో సత్కరించి బొకే ఇచ్చి, జన్మదిన శుభాకాంక్షలు, తెలిపిన నందికొండ మున్సిపాలిటీ 9 వార్డ్ కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ (ఆర్ కె ) మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,రాంబాబు, కిషోర్, వెంకటేష్,శివ, గిరి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు,

# జైవీర్ రెడ్డి అన్న కు జన్మదిన శుభాకాంక్షలు నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్


**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**



నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్న కి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలపటం జరిగినది నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్

# ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**





నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదినం సంధర్భం గా మర్యాద పూర్వకంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి లను కలిసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కి శుభాకాంక్షలు. తెలియజేశారు

# ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**




నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు కుందూరు జైవీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధి కి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

**కుందూరు జైవీర్ రెడ్డి అన్నకి జన్మదిన శుభాకాంక్షలు -**

# తన్నీరు హరీష్


**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**



అక్టోబర్ 8 నాగార్జున సాగర్ నియోజకవర్గం మచ్చలేని మహా నాయకుడి మాజీ మంత్రివర్యులు, కుందూరు జానారెడ్డి కనిష్ఠ పుత్రుడు వి దేశమే గర్వించదగ్గ నల్గొండ పార్లమెంట్ విజయాన్ని అందుకున్న రఘువీరుడికి సోదరుడువి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల కష్టాలు అనే దాహార్తిని తీర్చడానికి రాజకీయాల్లోకి వచ్చిన అపర భగీరదుడువి నాగార్జున సాగర్ శాసనసభ్యులు గా మొదటి సారి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న కూందురు జైవీర్ రెడ్డి అన్న కి జన్మదిన శుభాకాంక్షలు. తన్నీరు సతీష్

# షాద్ నగర్ నుండి నిన్ను తరిమి కట్టే రోజులు వస్తాయ్

**ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్**



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో బీఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్ కు కాంగ్రెస్ యువ నేతలు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి విమర్శలు చేయాలనుకునే స్థాయి రాజా వరప్రసాద్ కు లేదని స్పష్టంచేశారు.రాజా వరప్రసాద్ “ఓసి మత్తులో” ఉన్నారని, సీఎం రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు,మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కూర్చొని విమర్శలు చేస్తున్న రాజా వరప్రసాద్ వ్యాఖ్యలు అవివేకమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తి ప్రజల సొమ్ముతో నిర్మించబడినది, కాబట్టి ఇది ప్రైవేట్ జాగీరు కాదని చెప్పారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, టీఆర్ఎస్ పాలనలో చేసిన హామీలపై ప్రశ్నించారు. రాజా వరప్రసాద్, గతంలో కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టుల మీద తప్పుడు కేసులు వేయించిన సందర్భాలను కూడా ప్రస్తావించారు.శ్రీను నాయక్ చివరగా, రాజా వరప్రసాద్ ప్రజా సంఘాలు, కమ్యూనిస్టుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవగిరి నవీన్, వినోద్ నాయక్, వేణు నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశానుసారం రోడ్డు మరమ్మతులు**



వరంగల్, అక్టోబర్ 08 (మన సాక్షి గొంతుక):వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశానుసారంగా డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, మరియు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్, స్పందించి ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు జెసిబి ద్వారా రోడ్డు మరమత్తులు ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు తోటి ఆడపడుచులకు సంతోషంగా లేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ కొత్తపెల్లి యాదగిరి, పల్లెపాటి రమేష్, యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

**జైవీర్ రెడ్డి అన్న జన్మదినం సందర్భంగా సాగర్ కమలా**

# నెహ్రూ హాస్పిటల్లో రక్తదానం

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**

అక్టోబర్ 8 నాగార్జున సాగర్ నియోజకవర్గ యంగ్ డైనమిక్ శాసనసభ్యులు మా అన్నయ్య కుందూరు జయవీర్ జన్మదిన సందర్భంగా నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆస్పత్రి యందు దివ్య స్టూడియో సురేష్ ఆధ్వర్యంలో కమల నెహ్రూ ఆసుపత్రి లో రక్తదానం శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, ఖాసీం, మద్దాల భాను, ముఖ్య అతిధులుగా కర్నాటి లింగారెడ్డి , తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,




గడ్డంపల్లి వినయ్ రెడ్డి, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు, తిరుమలకొండ అన్నపూర్ణ, ఇర్ల రామకృష్ణ రక్తం ఇచ్చిన దాతలుపాతనబోయిన సంతోష్, ఎర్రబోయిన సురేష్, సళ్ళ హనుమంతు రెడ్డి, శ్రీకాంత్ , రేపాకుల సాయి కుమార్, సంతోష్ రెడ్డి, కిషోర్ , వెంకీ, షేకీల్, మల్లారెడ్డి , ప్రిన్స్, పిసు ప్రసాద్, కారంపూడి శివ , అందరికీ ధన్యవాదాలు

**కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్టు పంపిణీ చేసిన**

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి పెద్దగిరి

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నల్గొండ జిల్లా**





అక్టోబర్ 8 కనగల్ మండలం గడ్డంవారి యడవల్లి లోని కాటమయ్య రక్షణ కవచ సేఫ్టీ కిట్టు ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి పెద్ద గిరి అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణ కు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పం చేపట్టింది. కల్లుగీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని వృత్తి లో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ తరతరాలుగా ధైర్యంగా ఎదుర్కొని ప్రకృతి పానీయాన్ని ప్రజలకు అందిస్తున్నారని హితవు పలికారు ఈ కార్యక్రమంలో కానుగు కన్నయ్య , కోర్వి గిరి , గౌని రాములు , చోప్పరి ఏడు కొండలు , నకరేకంటి నరసింహ , కర్నాటి పరేమేష్ , తదితరులు పాల్గొన్నారు

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సన్మానం ఘనంగా సన్మానించారు

**మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 8**



మహమ్మదాబాద్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన జోగు వైష్ణవి బాక్సింగ్ సబ్ జూనియర్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. చిన్న వయసులోనే బంగారు పతకం సాధించడం పట్ల మహబూబ్నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ చౌదర్పల్లి లో విద్యార్థిని అభినందించి, తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కతలయ్య టీచర్, కాశీనాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్రమత్తమైన విద్యుత్ అధికారులు

**నిండు కుండాలా ఉన్న చెరువు మధ్యలోకి వెళ్లి విద్యుత్ సమస్య పరిష్కారం.**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట మండలం .**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిఈదురు గాలులకు, ఇటీవలే కురిసిన వర్షానికి బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ చెరువు పై నుండి గుట్టకు వెళ్లే విద్యుత్ లైన్ వైరు తెగి చెరువులో పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దింతో వెంటనే అప్రమత్తమైన విద్యుత్ అధికారులు లైన్ మెన్, వెంకట,నర్సింహారెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ పర్శరాములు నిండు కుండలా నిండి ఉన్న చెరువు మధ్యలో కి ఈదుకుంటు వెళ్లి తెగిన వైరును అతికించారు. విద్యుత్ అధికారులు చేసిన సాహస ప్రయత్నాన్ని చూసి అక్కడున్న స్థానికులు అభినందించారు. విద్యుత్ సమస్య ను పరిష్కరించిన అధికారులకు సిబ్బందికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు కట్టర్ ఆంజనేయులు, శ్రావణ్, సురేష్ లు ఉన్నారు.

# దేశం మొత్తం బిజెపి వైపు చూస్తుంది

**మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం**

**హర్యానా గెలుపుతో వెలిజర్లలో సంబరాలు**

**బిజెపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్**



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ హర్యానా ఎన్నికల ఫలితాలు ఫ్రీ పోల్స్, ఎగ్జిట్ పోల్స్, మరియు మేధావుల అంచనాలను తలకిందులు చేశాయి. బిజెపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్ ఈ విజయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. హర్యానా గెలుపు సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో బిజెపి నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దొడల వెంకటేష్ మాట్లాడుతూ, లోక్సభ ఎన్నికల సమయంలో బిజెపి మెజార్టీపై వచ్చిన విమర్శలకు హర్యానా ఫలితాలు ఘాటుగా సమాధానమని చెప్పారు. హర్యానా ప్రజలు బిజెపికి విశ్వాసం ఉంచారని, మరోసారి పూర్తిస్థాయి మెజార్టీతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హర్యానాలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే ఊహలు విఫలమయ్యాయని, ప్రజలు బిజెపి పాలనకు తిరిగి మద్దతు ఇచ్చారని తెలిపారు.

# చటాన్ పల్లిలో బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**మన సాక్షి గొంతుక /షాద్ నగర్**




షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతాపంగా జరిగింది. స్థానిక బిజెపి నాయకుడు అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకోవడం విశేషంగా ఉంది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంపై విశ్వాసంతో బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. చటాన్ పల్లిలో ఒక్కరోజులోనే 300 మంది సభ్యత్వం పొందడం మోదీ పట్ల ప్రజలు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన చెప్పారు. విష్ణువర్ధన్ రెడ్డి, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట లో "మహాలక్ష్మి" అవతారంలో దుర్గ దేవి

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నూతనంగా నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పండితులు నరేందర్, సాయి భక్తులకు మహాలక్ష్మి దేవి అవతారం గురించి తెలియజేసారు. దసరా నవరాత్రులు తొమ్మిది రోజులలో ప్రతి రోజు ఒక దేవీ రూపాన్ని పూజిస్తారు. మహాలక్ష్మి దేవి ఈ నవరాత్రుల్లో ఒక ముఖ్యమైన అవతారమూగ పూజింపబడుతుందని. మహాలక్ష్మి దేవి సంపదలు, సకల శుభాలు, శాంతి మరియు సంతోషాలకు ప్రతీక. నవరాత్రులలో 6వ రోజునమహాలక్ష్మి అవతారాన్ని పూజిస్తారు. ఈ రోజు మహాలక్ష్మి పూజ ద్వారా భక్తులు ఆర్థిక ప్రగతి, కుటుంబ ఆనందం, సర్వమంగలాలూ సాధించాలని కోరుకుంటారు. ఆమెను ధన, ఐశ్వర్య, కీర్తి, సంపదలను ప్రసాదించే దేవతగా పూజిస్తారు. మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సకల శ్రేయస్సు కలుగుతుందని, అమ్మవారి పూజ ద్వారా పాపాలు తొలగిపోతాయని, సకల సుఖాలను ప్రసాదిస్తుందని భక్తులకు నరేందర్ పండితుడు వివరించారు. కుంకుమ అర్చన లో పాల్గొన్న మహిళలు,భక్తులు,దేవి మాల దారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల నవశక్తి దుర్గామాత ఒర్రెగడ్డ మండపం వద్ద కుంకుమ పూజలు...

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**



శ్రీ నవశక్తి దుర్గామాత మల్యాల మండల కేంద్రంలో శ్రీ మఠ0మాంజనేయ సంస్థానం ఒర్రెగడ్డ వద్ద మంగళవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని అర్చకుల శ్రీరామ్ శర్మ చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. మిట్టపల్లి లక్ష్మీనారాయణ .గాజుల మల్లేశం. పులి సంకీర్త. బావు రాకేష్ . గుర్రం సాయికుమార్. జంగిలి శ్రీకాంత్. నితిన్. హర్షవర్ధన్. ముఖేష్. శ్రీమన్. హర్షవర్ధన్ .మధు.కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 08:

భారతీయ జనతా పార్టీ జగిత్యాల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం కోరుట్ల పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ హాజరవగా రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఉరుమల్ల చరణ్ మరియు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సుధా వేణి మహేష్,తుకారాం గౌడ్,దోనికేల నవీన్,తునికి భాస్కర్,బుల్లోజి నగేష్,ఏళ్లాల నారాయణరెడ్డి,గుద్దేటి రాజేందర్,మల్లేశం,ఓం ప్రకాష్, మల్లేష్ రెడ్డి,శ్యామ్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సమావేశం అయ్యి జిల్లాలోని సభ్యత్వ నమోదు పై చర్చించినారు. అనంతరం వేములవాడ రోడ్డు నంది చౌరస్తా నుండి ఇంటింటికి తిరుగుతూ నూతన సభ్యత్వ నమోదు చేయించారు.

# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఫిరోజ్**

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**




తెలంగాణలో పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందనీ టిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు ప్రతి ఇంటి ఆడబిడ్డకు పంపిణీ చేసేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటివరకు కూడా బతుకమ్మ చీరల ఊసే లేదని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇంతవరకు ఆ పథకం అమలే లేదని అన్నారు పెళ్లి అయిన మహిళలకు లక్ష రూపాయలతో పాటు బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు 2లక్షల రుణమాఫీ కొందరికి మాత్రమే చేసి, రైతు భరోసా కాదు కదా ఇప్పటివరకు రైతు బందు కూడా వేయలేదు అని దుయ్యబట్టారు, అలాగే 33 కొర్రీలు పెట్టి రైతు ఋణ మాఫీ, రైతు బంధు ఎగ్గోటాలి అని ప్రభుత్వం అలోచిస్తూదాని, ఎట్టి పరిస్థితిలో ప్రతి రైతుకూ రుణమాఫీ జరిగే వరకు ప్రతి రైతు అకౌంట్ రైతు బంధు జమ అయ్యే వరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి %మీూా%, జనగామ గారి ఆధ్వర్యం %దీ=ూ% పార్టీ తరుపున మా పోరాటాలు ఉంటాయి అని తెలియజేశారు., డైవర్ట్ రాజకీయాలు మాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పథకాలు అమలు చేసేవిధంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు,

# ప్రమాదాలకు నిలయంగా పెంబర్తి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



మండలంలోని పెంబర్తి గ్రామంలో నేషనల్ హైవే 163 పై గల సాయి సంధ్య వైన్స్ షాప్ ప్రమాదాలకు నిలయంగా మారిందని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. సంబంధిత వైన్స్ షాప్ పై జనగామ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ కె.అనిత కు సిపిఎం అధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడినటువంటి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంబర్తి లోని వైన్స్ యూటర్న్ వద్ద ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయని,పక్కన ఉన్న ప్రతి డబ్బా ను ఒక బెల్ట్ షాప్ వలె నడిపిస్తూ వచ్చి పోయే వాహనదారులతో రోడ్డుపై వాహనాలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే వైన్స్ షాప్ పర్మిట్ రూమ్ లో నిబంధనలకు విరుద్ధంగా టేబుల్స్ వేసి మద్యం అమ్మకాలు చేపడుతూ రోడ్డుపైనే వాహనాల బారులు కనిపిస్తున్నాయన్నారు. నాసిరకం తినుబండారాలు అనేకంగా పెడుతూ ప్రజల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నారని వారు అన్నారు. సాయి సంధ్య వైన్స్ ను అక్కడికి నుండి తరలించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,భూక్య చందు నాయక్,పట్టణ సభ్యులు బొట్ల శ్రావణ్,నాయకులు పాము శ్రీకాంత్,సురేష్,పొత్తునూరి కనుక చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెల్లి కిషోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ను

## ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 08: కోరుట్ల పట్టణం లోని ఐలాపూర్ రోడ్ లో ఆరెల్లి కిషోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు .ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఎంబేరి సత్యనారాయణ తెడ్డు విజయ్ అల్లాడి శ్రీనివాస్ తునికి సాయి అయిండ్ల గణేష్ నేతి శ్రీనివాస్ రాజ్ కిషన్ జాగిలం భాస్కర్ మేదరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు,సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం,దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు,డీపీఎంలు,ఏపీఎంలుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని,ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు.అలాగే జిల్లాలో 180 దొడ్డు రకం,116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ .500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని,మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న,దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు.ఈ రిజిస్టర్ లలో రైతు పేరు,ఫోన్ నంబర్,సమయం,స్థలం,రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని,ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి జె.ఎన్(సి - కోర్సు) 1, 2, 3, 4...అని,సన్న రకానికి జె.ఎన్ (ఎస్ - సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు.ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని,దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని,దొడ్డు రకానికి పచ్చ దారం,సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని,ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని,ధాన్యం తేమ శాతం 17 లోపు ఉండాలని,వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు.సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ.500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు,డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు,చెక్ పోస్టులు,టోకెన్ ల జారీ,వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు,తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఆర్డిఓ వసంత,డీసీఎస్ఓ సరస్వతి,డీఏఓ రామారావు నాయక్,డీఎం సివిల్ హాతీరాం,ఇతర సంబంధిత అధికారులు,సీసీలు,తదితరులు పాల్గొన్నారు.

## భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)

# సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కుడా పరిధిలోని చిల్పూర్,ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియపై తహసిల్దార్ లు,ఎంపిడిఓలు, ఎంపీఓలు,రెవెన్యూ,నీటి పారుదల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడా పరిధిలోని ఈ మూడు మండలాల (చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్),జాఫర్గఢ్) ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు మొత్తం (7433) వచ్చాయని,ఇందులో భాగంగా (633) సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని,మిగిలిన (6800) పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని,గ్రామాలు, మండలాల వారీగా ట్రాకింగ్ షీట్ ఏర్పాటు చేసుకోవాలని,మండల స్థాయిలో యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, %శ్రీ%సర్వే నంబర్ ల వారీగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈడీఎం గౌతమ్ రెడ్డి,మూడు మండలాల తహసీల్దార్ లు,ఎంపిడిఓలు, రెవెన్యూ అధికారులు,ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యదర్శి ఖలీల్ కుటుంబాన్ని పరామర్శించిన

# పిసిసి సభ్యులు నూకల రమేష్

**మన సాక్షి గొంతుక, అక్టోబర్ 08. (చెన్నూర్)**



చెన్నూర్ పట్టణం లోని డీసీసీ జిల్లా కార్యదర్శి ఖలీల్ నాన్న అనారోగ్యం తో చనిపోవడం తో వారి కుటుంబాన్ని పరామర్శించిన చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ వారి ఇంటికి వెళ్లి మనోధైర్యం కలిపించి, వారికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్, చెన్నూర్ మండల యువజన అధ్యక్షులు జాడి రాజేందర్, శ్రవణ్, సోదరి రాజబాబు, బుడే రాజబాబు, జాడి రజిని కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు- రెవ రెండ్:దుబ్బ డేవిడ్ రాజు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం**



నాగార్జునసాగర్ నియోజక వర్గం యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా హాలియా మున్సిపాలిటీలో సాయి ప్రతాప్ నగర్ నందు ఉన్న బేతాని ప్రార్థన మందిరం దైవ సేవకులు రెవ రెండ్: దుబ్బ డేవిడ్ రాజు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన తోపాటు పాస్టర్ : వెంకటేష్, మన సాక్షి గొంతుక రిపోర్టర్ నక్కల లింగారెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# బతుకమ్మ ఘాట్ ను

## సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మన సాక్షి గొంతుక / మల్యాల ప్రతినిధి**



లిమల్యాల మండలం కేంద్రంలో మల్యాల కాంగ్రెస్ నాయకులతో కలిసి బతుకమ్మ ఘాట్ లను మంగళవారం పరిలీలించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా బతుకమ్మ నిమర్జనం సందర్భంగా ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



# ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్న కు జన్మదిన శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం**



అక్టోబర్ 8 నాగార్జునసాగర్ నియోజకవర్గం దైవ సేవకుల పక్షాన క్రిస్టియన్ మైనార్టీ ప్రజల పక్షాన మా హృదయపూర్వకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.టదేవుడు ఆయుషు మంచి ఆరోగ్యం ఇచ్చి జ్ఞానమిచ్చి అత్యధికముగా మరెన్నో పదవులు పొందాలని మా యొక్క ప్రార్థన.నాగార్జున సాగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నంద్యాల ఎలీషా రావు..